విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   బుధవారం 9 అక్టోబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00


## రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



వేములవాడ అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ మంగళవారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న కేంద్ర హెూమ్ శాఖ సహాయక మంత్రికి ఈవో కె.వినోద్ రెడ్డి పూల మొక్కతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం అర్చకులు ఆశీర్వదించగా ఈవో లడ్డూ ప్రసాదం అందజేశారు.వారి వెంట ఏఈఓ లు బి .శ్రీనివాస్ జి.రమేష్ పర్యవేక్షకులు తిరుపతిరావు, అశోక్ ఆలయ సిబ్బంది ఎడ్ల శివ సాయి ,పురాణం వంశీ ఉన్నారు.

# మోడీ రావాలి యుద్ధం ఆపాలి

## ఇజ్రాయెల్ మాజీ పీఎం కీలక వ్యాఖ్యలు



**మన వార్త** ప్రస్తుతం పాలస్తీనా, లెబనాన్ దేశాలతో ఇజ్రాయెల్ యుద్ధంలో ఉంది. ఆ దేశాలపై దాడులు ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ స్పష్టం చేశారు. ఈ తరుణంలో ఇజ్రాయెల్ మాజీ ప్రధానమంత్రి యహూద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ గొప్ప అంతర్జాతీయ నాయకుడు అని ఆయన కొనియాడారు. హమాస్‌తో ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపేందుకు తప్పకుండా మోడీ సహకరిస్తారని యహూద్ ఓల్మెర్ట్ ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం భారత్ తప్పకుండా సహాయ సహకారాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా అడుగులు వేయాలని భారత ప్రధాని మోడీకి యహూద్ ఓల్మెర్ట్ విజ్ఞప్తి చేశారు. భారత్‌కు చెందిన ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. యహూద్ ఓల్మెర్ట్ మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్ %–% పాలస్తీనా సమస్యను పరిష్కరించడానికి భారత్ మద్దతు తప్పకుండా అవసరం. ఇజ్రాయెల్, పాలస్తీనాలను రెండు దేశాలుగా స్పష్టతతో విభజించే పరిష్కారం కోసం చర్చలు జరగాలి. ఇందుకు భారత్ బలమైన మద్దతు అవసరం" అని తెలిపారు. "భారత్ మాకు అత్యంత గౌరవనీయ దేశం. పాలస్తీనియన్లకు కూడా భారత్ చాలా ముఖ్యమైంది. మా రెండు దేశాల సమస్యను పరిష్కరించడంలో భారత్ తప్పకుండా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది" అని యహూద్ ఓల్మెర్ట్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు ఇది చాలా కష్టతరమైన, చాలా బాధాకరమైన, చాలా రక్తపాతమైన సంవత్సరం అని ఆయన అంగీకరించారు. ఇక రక్తపాతం ఆగడానికి సమయం ఆసన్నమైందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ త్వరలోనే నిర్ణయించుకుంటుందని తాను భావిస్తున్నట్లు యహూద్ ఓల్మెర్ట్ చెప్పారు. హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశామన్నారు. ఇప్పటికీ హమాస్ చేతిలో 101 మంది ఇజ్రాయెలీలు బందీలుగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఆ బందీలను విడిపించేందుకు అవసరమైతే యుద్ధాన్ని ఆపాల్సి ఉంటుందన్నారు.

## హైదరాబాద్ తాజ్ త్రీ స్టార్ హెూటల్ లో..

# ఓ ఫ్యామిలీ ఆత్మహత్యాయత్నం




సికింద్రాబాద్ ప్యాట్నీ దగ్గరలోని ఓ హెూటల్ లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో ఉన్న ముగ్గురిని హెూటల్ యాజమాన్యం, పోలీసులు దగ్గరలోని యశోద ఆస్పత్రికి తరలించారు.కొత్తగూడెం భద్రాద్రి జిల్లా చెందిన నారాయణ (52), పద్మావతి (47 )అనే దంపతులు తమ కొడుకు సృజన్ (23) కి 2024 ఫిబ్రవరి 14న పెళ్లి చేశారు. కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలోని చెంచిపల్లి పోలీస్ స్టేషన్ లో ఇటీవల కోడలు కావ్య అత్తామామలపై ఫిర్యాదు చేసింది. దీంతో కోడలు తమపై కేసులు పెట్టి వేధిస్తోందని సికింద్రాబాద్ లోని ఓ హెూటల్ గదిలో జ్యూస్ లో మత్తుపదార్థం కలిపి ముగ్గురు తాగారు.గమనించిన హెూటల్ సిబ్బంది యశోద ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న మహంకాళి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా సంఘాలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

# ఇది కదా కావాల్సింది



**మన వార్త** మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తోంది.తెలంగాణ వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో.. మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్డీసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ఫిక్స్ అయింది. తాజాగా.. సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనగా.. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధివిధానాలపై చర్చించారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లోని మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీంనగర్‌లను ఎంపిక చేశారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు. ఇక.. ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు లాంటి అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదిక సమర్పించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

## వేములవాడలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**వేములవాడ, అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఈనెల 10వ తారీఖున జరుగుతుంటే, వేములవాడలో మాత్రం ముందుగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఆడపడుచులు అంతా ఇష్టంతో జరుపుకునే పూల పండుగ. ప్రకృతిని ఆరాధించే కమనీయమైన పండుగ.వేములవాడ లోని మూలవాగు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు భిన్నంగా వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ.రాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడలో ఎప్పటికీ ఏడు రోజులకే సద్దుల బతుకమ్మను నిర్వహిస్తారు. పుట్టినింటికి మెట్టినింటికి అనుసంధానంగా రాజరాజేశ్వరి దేవి కొలువైన వేములవాడ పుణ్యక్షేత్రం లో మాత్రమే రెండు రోజుల ముందుగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునే వారు తర్వాత తల్లి ఇంటికి వెళ్లి అక్కడ సైతం సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించుకుంటారు. అమ్మవారు కొలువైన పుణ్యక్షేత్రం కాబట్టి రెండు రోజుల ముందే సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించి ఆ తల్లిని పూజిస్తారు. కేవలం ఇది వేములవాడ పట్టణంలో మాత్రమే కనిపిస్తుంది. చుట్టుపక్కల గ్రామాలను యథావిధిగా తొమ్మిది రోజులకు బతుకమ్మ ఆడతారు. ఇక నేడు జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు మూలవాగు వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు. వేములవాడ విద్యానగర్లో సద్దల బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా ఆడుకోవడం జరిగింది.




మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో మా కుటుంబం

# తీవ్ర మనో వేదనకు గురైంది




**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, అక్టోబర్8, (మనవార్త)**
హైదరాబాద్ లో నాంపల్లి కోర్టుకు అక్కినేని నాగార్జున హాజరవ్వగా ఆయన వెంట తన సతీమణి అక్కినేని అమల, కుమారుడు నాగ చైతన్య వచ్చారు. ఈ కేసులో నాగార్జున వాంగ్మూలాన్ని కోర్టు రికార్డ్ చేసింది. ఆయనతో పాటు మిగతా సాక్షుల స్టేట్మెంట్లను సైతం నమోదు చేస్తోంది. ఈ క్రమంలో పిటిషన్ ఎందుకు దాఖలు చేసారని నాగార్జునను ధర్మాసనం ప్రశ్నించగా,మంత్రి కొండా సురేఖ తన కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వివరించారు. మంత్రి చేసిన కామెంట్స్ వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని కోర్టుకు తెలిపారు. తన కుమారుడు నాగచైతన్య, సమంత విడాకుల పైనా మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారని తన వాంగ్మూలంలో వివరించారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అసత్య ఆరోపణలన్న ఆయన, రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని తెలిపారు. మంత్రి వ్యాఖ్యలతో తన కుటుంబం తీవ్ర మనో వేదనకు గురైందని పేర్కొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత



**కుత్బుల్లాపూర్,అక్టోబర్ ,08,(మన వార్త)**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఘనంగా సత్కరించారు.అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు, బుచ్చిరెడ్డి, వరదరాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్, అప్పారావు, రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,08,(మన వార్త)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎన్ .ఎమ్ .సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ




**వేములవాడ అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు కవిత మహేష్ దంపతులు అందించిన 20 చీరలు మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయాల ముందు ఉన్న పేద మహిళలకు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు అందించి అందించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పొలాస రాజేందర్ సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలి



**చందుర్తి అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ చందుర్తి మండలం ముడపల్లి గ్రామం లో మంగళవారం సిపిఎల్ సిసన్ 2 ని ప్రారంభించారు.అనంతరం ప్రీమియర్లి క్రికెట్ టీంకి టీషర్ట్స్ పంపిణి చేసారు.మొత్తం పది జట్లు ఇందులో పాల్గొనగా ముడపల్లి గ్రామానికి చెందిన బద్దం తిరుమల్ రెడ్డి తీరు తండర్స్ టీం కు టీషర్ట్స్ పంపిణి చేసారు . తిరుపతి రెడ్డి కప్స్ మరియు మెమంటోస్ స్పాన్సర్ చేయనున్నారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా భవిష్యత్‌పై దృష్టి సారించాలని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో జోగాపూర్ మాజీ ఎంపిటిసి మ్యాకల గణేష్,మరియు చందుర్తి మండల యువకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ లో మెరిసిన విద్య కుసుమం..



**గంభీరావుపేట అక్టోబరు 8 మన వార్త ప్రతినిధి**
తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ 2024 ఫలితాలలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన తోట్ల పెద్దమల్లయ్య -లక్ష్మి దంపతుల కుమారుడు తోట్ల కుమార్ యాదవ్ (ఎస్ జి టి ) పోస్ట్ సాధించారు. గొర్రెల కాపరి కుటుంబంలో పుట్టి చిన్నప్పటినుండి కష్టపడి చదివి టీచర్ పోస్టు సాధించటం పట్ల కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**ఇల్లంతకుంట : అక్టోబర్ 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని అనంతారం గ్రామంలో హిందు వాహిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద శ్రీ లక్ష్మీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండపం వద్ద అంగరంగ వైభవంగా కుంకుమ పూజ భారీగా పాల్గొన్న మహిళలు.తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులు భారీగా పాల్గొన్న ప్రజలు.

## ప్రతిమ ఆంబులెన్స్ బోల్తా



**ఇల్లంతకుంట అక్టోబర్ 08(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని పెద్దలింగాపూర్ సమీపంలో ప్రతిమ అంబులెన్సు వాహనం బోల్తా పలువురికి తీవ్ర గాయాలతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి కి 108 అంబులెన్సు వాహనం లో తరలింపు.అంబులెన్స్ డ్రైవర్ మద్యం సేవించి నడిపాడని ప్రజలు గుసగుస.

## పత్తి కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు జిల్లా కలెక్టర్



**-పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన...**
**-రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలి...**
**-పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్...**
**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్-08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. పొడువు పింజ రకం పత్తి పంట క్వింటాల్ కి 7521 రూపాయలు మద్దతు ధర ప్రకటించామని, పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్‌హా అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, లీగల్ మెట్రాలజీ అధికారి రూపేష్ కుమార్, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి డి.ప్రకాష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, డిఎం సివిల్ సప్లై రజిత, సీసీఐ అధికారి శక్తి వేల్, ఏ.ఎం.వీ.ఐ రజనీ దేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శిలు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ రాలీ ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్




**-క్రీడలపై ఆసక్తి నైపుణ్యం పెంచేలా ప్రణాళికలు...**
**-వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్...**
**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 08,( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
యువతకు క్రీడలపై ఆసక్తి, నైపుణ్యం పెంచేలాహా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. యువత జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి, పతకాలు సాధించేలా శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఒలింపిక్స్ లో స్వర్ణం ఇతర పతకాలు సాధించేలా శిక్షణ ఇప్పించేందుకు హైదరాబాద్ గచ్చిబౌలిలో అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసి, దానికి శివసేన రెడ్డిని నియమించారని పేర్కొన్నారు. స్టేడియం పూర్తి చేస్తాం వేములవాడ లో స్టేడియం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ముందుగా మండల కేంద్రాల్లో ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు నిధులు ఇచ్చానని గుర్తు చేశారు. రెండో దశలో గ్రామాల్లో, మూడో దశలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోహా క్రీడల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. రాందాస్, యువతి యువకులు, ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన గజసింగారం గంగపుత్ర యువకుడు




**గంభీరావుపేట అక్టోబర్ 8 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా 5వ ర్యాక్ తో స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ ఉద్యోగం సాధించిన. గంభీరావుపేట మండలం గజసింగారం గ్రామ కి చేందిన ( గంగ పుత్ర) కాపరవేని నవీన్ కుమార్. మనెమ్మ నారాయణ కు ఏకైక కుమారుడు.తాను మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు అభినందనలతో హర్షం వ్యక్తం చేస్తునారు.

## గంభీరావుపేట మండల కేంద్రములొ నూతన డీలర్ షాప్ ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 8 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రము లొ ప్రభుత్వ అనుమతి లొ భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరీక్షలలో ఉత్తీర్ణులై డీలర్ షిప్ గా ఎగదండి సుమలత దక్కించుకున్నారు. ఈరోజు గంభీరావుపేట స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతనంగా డీలర్ షాప్ ను ప్రారంభించడం జరిగినది, ప్రారంభానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ రిబ్బన్ కట్ చేసి డీలర్ షాపును ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ఎప్పటికీ అందుబాటులో ఉండి ప్రజల అవసరాలను తీర్చడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, స్థానిక ప్రజలు ప్రభుత్వం సమకూరుస్తున్న నిత్యవసర వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని, హమీద్ కొరారు. ఇ కారిక్రమానికి హమీద్ తో పాటు సోషల్ మీడియా కన్వీనర్ (గౌరి)శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రాజులు, కొత్తపెల్లి భాస్కర్ పెద్దివేని మల్లయ్య, గందాడపు శంకర్, భార ధనరాజ్, భాగన్నగారి రాజనర్సు, నరేందర్ ,గణేష్, పిట్ల లక్ష్మణ్, సతీష్, ధర్మేందర్, కృష్ణ, లక్కం నాంపల్లి, మరియు పార్టీ శ్రేణులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే బెంద్రం తిరుపతిరెడ్డి



**-బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి పూజా సామాగ్రిపై 20555 రూపాయలు అందజేత.**
**ఇల్లంతకుంట అక్టోబర్ 08(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని వెల్జిపూర్,ఆరెపల్లి,గాలిపెల్లి,గొల్లపెల్లి గ్రామాలలో దుర్గ దేవి అమ్మవారి పూజా సామాగ్రికై 20555 అందజేసిన బి.టి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయ మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలతో కళకళలాడాలని అన్నారు. అమ్మ దయ అందరికీ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారం ప్రసన్న,నాయిని నవీన్ కుమార్,వొరేం సాయికిరణ్,వొరేం భార్గవ్ రెడ్డి,గజ్జల శ్రీనివాస్,ఓరుపుల రాములుయాదవ్,దాసరి ఐలయ్య,ఎద్దు రామస్వామి,ఓరుపుల హరికృష్ణ,పత్రి మల్లికార్జున్,కడుదుల సాయి,పున్ని మనోజ్,దాసరి రాజు,దాసరి అరుణ్,ఎద్దు వెంకటేష్,పత్రి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి పాలుగోన ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,08,(మన వార్త)**
128 డివిజన్ భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు,కుత్బుల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, చింతల అశోక్,128 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి,ఐ ఎన్ టి సి నాయకులు నాగరాజు,నారాయణరెడ్డి, వరదరాజ్,శేఖర్,లక్ష్మణ్, బాలు,బాలయ్య,పురుషోత్తం,ప్రేమ్ కుమార్,మహిళ నాయకులు శివకుమారి,కమల,మంజు,శారద, ఉమా మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోడె ముక్కు చెల్లించుకుంటున్న పట్టభద్ర అభ్యర్థి నరేందర్ రెడ్డి




**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నరేందర్ రెడ్డి..**
**-వేములవాడలో పర్యటించిన పట్టభద్రుల అభ్యర్థి..**
**-రాజన్నను దర్శించుకున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..**

**వేములవాడ అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి, రాజన్న దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను చెల్లించుకున్నారు.వేములవాడలో విస్తృతంగా పర్యటించిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ ,మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, వేములవాడలో విస్తృతంగా పర్యటించి వివిధ రంగాల ప్రతినిధులను కలిసి రాబోయేటువంటి ఎన్నికలలో పట్టభద్రుని ఓటరుగా నమోదు చేసుకొని తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె ను కట్టి మొక్కలు చెల్లించుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ తల్లి ఆశల కనుగుణంగా పనిచేస్తానని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారి ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలుపుతూ పట్టణ కేంద్రంలోని బార్ అసోసియేషన్ సందర్శించి, న్యాయవాదులతో ముఖాముఖి నిర్వహించి వారికి పట్టబదుల ఓటర్ ఆవశ్యకతను తెలియజేశారు. పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థను సందర్శించి పాఠకులకు పట్టబద్రులు ల ఓటరు ఆవశ్యకతను వివరించడమే కాకుండా ఓటు నమోదుకై చేపడుతున్నటువంటి ప్రక్రియను తెలుపుతూ ఓటర్ల లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో యువకులు, యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి వారికి ఘన స్వాగతం తెలిపి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొక్కు రాజు సత్యనారాయణ వస్తాది కృష్ణ ప్రసాద్ గౌడ్ సందీప్ గిరిధర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు



**జహీరాబాద్, అక్టోబర్ 8 (మన వార్త)**: నీటిపారుదల శాఖ లో విధులు నిర్వహించే వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి ఖాన్జమల్పూర్ గ్రామానికి చెందిన బంటు శ్రీనివాస్ తండ్రి రాములు, వయసు, 39 సంవత్సరాలు, నీటిపారుదల శాఖలో లష్కర్ ఉద్యోగి తప్పి పోయినట్లు పిర్యాదు వచ్చిందని ఎస్ఐ పేర్కొన్నారు. వ్యక్తి ఈ నెల 7 వ తేదీనాడు ఉదయం 9 గంటల సమయంలో, ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి, తిరిగి ఇంటికి రాలేదు అని శ్రీనివాస్ కుమారుడు సాయికిరణ్ ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు. వ్యక్తి చామన ఛాయా రంగు తో ఉండి, ఇంటినుండి వెళ్లే ముందు ప్యాంటు, షర్టు ధరించినట్లు, ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి తీవ్ర గాయాలు




**జహీరాబాద్, అక్టోబర్ 8 (మన వార్త)**: గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయని చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 సోమవారం రాత్రి సమయంలో సత్వర్ గ్రామ శివారులో గాల్ సత్యం ధాబ సమీపంలో, జాతీయ రహదారి 65 పై ఓ గుర్తు తెలియని వాహనం, గుర్తు తెలియని ఒక మగ వ్యక్తిని ఢీ కొన్నట్లు తెలిపారు. క్షతగాత్రుడి వయస్సు సుమారుగా 28 నుండి 35 సంవత్సరాలు ఉంటాయని, వాహన డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం సంభవంచినట్లు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన వ్యక్తి జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడని ఎస్ఐ పేర్కొన్నారు. గుర్తు తెలియని క్షతగాత్రుడు బూడిద రంగు షర్ట్, నెక్కర్ ధరించి యున్నాడని, వ్యక్తి సమాచారం తెలిసిన వారు ఫోన్ నంబర్ 8712656766 ను సంప్రదించాలని సూచించారు.

## బాలా త్రిపురసుందరి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**అక్టోబర్ 8 మన వార్త ప్రతినిధి.**
కల్వకుర్తి లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అరవరోజు అమ్మవారు బాలాత్రిపురసుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వడం జరిగింది బాలా త్రిపురసుందరి త్రిపురేశ్వైచ విద్మహే కామేశ్వర్యై చ ధీమహి తన్నోబాలా ప్రచోదయాత్.సాయంత్రం శివానంద స్వామి వారిచే క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు, మహిళలచె దాండియా, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంజరిగింది.దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ శ్రీ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు,సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరె శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు , కోశాధికారి దుగ్గి అశోక్ , ఆర్యవైశ్య సంఘం , అవోప మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో జోరందుకున్న ఆర్యవైశ్య సంఘం ఎన్నికల ప్రచారం



సిద్దంశెట్టి వేణు | ఎర్రం శ్రీనివాస్ | ఐత వేంకటేశ్వర్లు | దైత సతీష్‌కుమార్

**-పట్టణంలో జోరుగా చర్చలు..**
**-స్థానిక ఆర్యవైశ్యుల మనసులో ఉన్నది అతడేనా..**
**వేములవాడ అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎలక్షన్ల ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు. ఈసారి అధ్యక్ష పదవి ఎవరికో,స్థానిక ఆర్యవైశ్యుల మదిలో ఏముందో., స్థానికంగా జోరందునుకున్న చర్చలు.స్థానిక ఆర్యవైశ్యుల మనసులో ఉన్నది అతడేనా..ఈనెల 13వ తేదీన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్య అన్న సత్రంలో వేములవాడ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వేములవాడ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి కోసం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగింది. వీరికి గుర్తులు రావడంతో ఎన్నికల ప్రచారం చాలా స్పీడ్ గా కొనసాగిస్తున్న అభ్యర్థులు ఈ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న ఈ అభ్యర్థులు పట్టణ ఆర్యవైశ్యులకు మేలు చేస్తారో తెలువదు కానీ ప్రచారం మాత్రం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పోటీ పోటీన, పడుతున్న .ఈ అభ్యర్థుల గెలుపు ఎవరిదో వేచి చూడాలి. ఈసారి స్థానిక ఆర్యవైశ్యుల చర్చలో ప్రతిసారి ఎలక్షన్లు వచ్చినప్పుడే నాయకులు వస్తారా.. మాకు అండగా నిలిచింది ఎప్పుడో.. అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఆపదలో అండగా ఉండే నాయకులకే మా ఓటు అనే విధంగా స్థానిక ఆర్యవైశ్యుల ఆలోచన. మరి పట్టణ ఆర్యవైశ్య ప్రజలు ఎవరిని గెలిపించుకుంటారో చూడాలి మరి.

# దుర్గామాత అనుగ్రహంతో అందరూ బాగుండాలి



**- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి...**
**-సంతోషిమాత ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు...**
**గజ్వేల్ అక్టోబర్ 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ సంతోషి మాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం సంతోషిమాత ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా అలంకరించారు, పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, మహిళల ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన, లక్ష పుష్పార్చన నిర్వహించారు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అనసూయ దంపతుల ఆధ్వర్యంలో, కీర్తిశేషులు ఎన్ సీ రాజయ్య జ్ఞాపకార్థం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ రాజమౌళి మాట్లాడుతూ సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారని నిర్వాహకులను అభినందించారు అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, శక్తివంతమైన ఈ పర్వదినాలలో శక్తి సంపన్నురాలైన శక్తి ఆదిపరాశక్తి జగన్మాత అమ్మవారిని దర్శించుకుంటే సంపూర్ణ అనుగ్రహం సిద్ధిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ఎన్ సీ సంతోష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్ సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు



**గజ్వేల్ అక్టోబర్ 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల తల్లి శ్రీ విద్యా సరస్వతి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో క్షేత్రం దినదినాభివృద్ధి చెందుతూ భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధికెక్కిందని తెలిపారు. అంతేకాకుండా భక్తుల సౌకర్యాలకు సైతం పెద్దపీట వేస్తూ ఆలయ కమిటీ ముందుకెళ్తోందని చెప్పారు. క్షేత్రం వద్ద నిరంతరం వేద గోష, అన్న ప్రసాద వితరణ ప్రత్యేకతగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతినిత్యం క్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఆలయ కమిటీని ఆయన ప్రశంసించారు. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురవారెడ్డి, నాయకులు వెంకటరమణ, నందన్ గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయి హిల్స్ లో అన్నదాన ప్రసాద మహోత్సవం



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,08,(మన వార్త)**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలో ని మహాదేవపూర్ లోని శ్రీ సాయి హిల్స్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులుప్రతేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలనికోరుకున్నట్లు వారు తెలిపారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏ వెంకటేష్,జి సంతోష్,వి మురళి,బి రాజు,పి మురళి కృష్ణ,వి వీరన్,కె నిరంజన్,గరదాసు అనిల్ కుమార్, కిరణ్ కుమార్,మొగిలి,శివ, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ అక్టోబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారితో పాటు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన అమ్మవారిని కూడా మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.స్వామి వారి దర్శనానంతరం అర్చ కులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువా ప్రసాదం అందజేశారు వారి వెంట ఏఈఓలు బ్రాహ్మణ గారి శ్రీనివాస్ జి.రమేష్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్ ఉన్నారు.

# కల్వకుర్తిలో ప్రమాదకరంగా మారిన వీధి కుక్కలు



**అక్టోబర్ 8 మన వార్త ప్రతినిధి.**
ప్రాణాలు పోకముందే చర్యలు తీసుకోండి అంటున్న ఇంద్రానగర్ కాలనీవాసులు.కల్వకుర్తి ఇంద్ర నగర్ రోడ్ నెంబర్ 6 కుక్కల బెడద బైక్ పై వెళ్తుంటే కర్వడానికి వస్తున్న కుక్కలు. చిన్నపిల్లలు వెళ్తుంటే వారిపై దాడి చేయడానికి చూస్తున్నాయి. ఇంకా రాత్రి సమయంలో బయటికి వెళ్లాలంటే భయం ఇంట్లో నుంచి బయటికి రావాలన్నా భయం. అసలు కల్వకుర్తి మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారు కాలనీ వాసులకు ప్రాణా హాని ఉంది. రోడ్లపై కుక్క లు ఉన్నాయి కాలనీవాసులు బయటికి వెళ్లాలంటే కనీసం బయట వాహనాల్లో పెట్టిన ఏమైనా పదార్థాలు ఉంటే కూడా కుక్కలు ఎత్తుకెళ్లి తింటున్నాయి.బైక్ ల కవర్లను కొరికి పాడు చేస్తున్నాయి. మనుషులను కూడా పీకత్తినే పరిస్థితి ఉంది. దీనిపై అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని అదే విధంగా కౌన్సిలర్21వ వార్డ్ కౌన్సిలర్ సైదులు గౌడ్ కూడా స్పందించాలి. వెంటనే ఈ విషయంలో అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇంద్రానగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన చైర్మెన్..




**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి ):**
ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోరారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు కౌన్సిలర్లు, సిబ్బంది తో కలిసి సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి, సదుపాయాల గురించి ఆరా తీశారు. ఇంచార్జ్ సూపర్డెంట్ శ్రీకాంత్ రెడ్డిని కలిసి ముచ్చటించారు. ఆస్పత్రిలో కావలసిన సౌకర్యాలు, సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ పీడియాట్రిక్ గైనకాలజిస్ట్ అవసరమని ఇన్చార్జి సూపర్డెంట్ తెలిపారు. పలు సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లతానని చెప్పారు.బాలింతలకు కే సి ఆర్ కిట్లను అందించారు. ఈ సందర్బంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజలకు సేవచేయడమే ప్రభుత్వాల లక్ష్యమని అన్నారు.మరింత మెరుగైన సేవలు అందించడానికి ఎమ్మెల్యే,మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కే సి ఆర్ పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, ప్రసవం తర్వాత కే సి ఆర్ కిట్టుతో పాటు నగదు పారితోషికాన్ని అందించారని గుర్తు చేశారు. ఈ పథకాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ దిడ్డి రాము,మేనేజర్ రాజిరెడ్డి,అప్తమాజిస్ట్ జలెందర్, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి,సూపర్వైజర్ మోహన్ రెడ్డి,మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రయ్య మృతి బాధాకరం ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ అక్టోబర్ 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ద్వారక ఎంక్లేవ్ లో కె రామచంద్రయ్య అకాల మృతి చెందారు మంగళవారం విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితోపాటు ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆరిఫ్, కొమురవెల్లి ప్రవీణ్,సంపత్, సెయింట్ మేరీ పాఠశాల ఉపాధ్యాయులు, సివి రామన్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రికి వినతి



**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**
హుజరాబాద్ నియోజకవర్గం రెండవ విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని.మాజీ జెడ్పిటిసి డాక్టర్ .శ్రీరామ్ శ్యామ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని పంపించారు.దళితులను ధనవంతులుగా చేయాలని,ఆర్థికంగా కుటుంబాలు ఎదగాలని గత ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించారని వారు గుర్తు చేశారు. కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే 10 లక్షల రూపాయలు మొత్తం నిధులు కేటాయించారు. మిగతా కొంతమంది దళిత కుటుంబాలకు కేవలం ఐదు లక్షల రూపాయలు మాత్రమే వారికి చెందాయని,మిగతా ఐదు లక్షల రూపాయలు కేటాయించవలసిందిగా దళిత కుటుంబాలు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన వారికి న్యాయం జరిగే లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు.దళిత కుటుంబాలు 5 లక్షల రూపాయలతో అనేక వ్యాపారలు కొనసాగిస్తున్నారని వాటి మూలంగా ఎక్కువ మొత్తంలో ఆదాయం రాకపోవడం మూలంగా వారు ఆర్థికంగా ఎదగలేక ఇబ్బంది పడుతున్నారని, హుజురాబాద్ నియోజకవర్గం దళిత బంధు కుటుంబాలు రెండవ విడత నిధులను విడుదల చేయాలని అనేకసార్లు రాస్తారోక కార్యక్రమాలు చేసినప్పటికీ, అధికారులు స్పందించలేదని,రెండోవ విడత దళిత బందును వెంటనే విడుదల చేసి దళితులు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడాలని ముఖ్యమంత్రిని కోరారు.

# యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ సిడి ఆవిష్కరణ..



**హుజురాబాద్, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**
యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ సిడి ని ఏసిపి చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు.సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పాటల సీడీని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ చేతుల మీదుగా ఫౌండేషన్ కోఆర్డినేటర్లు కొండం శ్రీధర్ రెడ్డి, మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి గాయకుడు రచయిత మేకల నవీన్ కుమార్ రాసి పాడిన " భరతమాత ముద్దుబిడ్డ లారా దేశాన్ని కాపాడే పౌరులారా " అనే పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఎసిపి శ్రీనివాస్ జి అభినందించారు, భవిష్యత్తులో సమాజ చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తమ వంతుగా సహకారం అందిస్తామని ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, నవీన్ పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కు నాలుగురోజులు సెలవు



**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి):**
వరుసగా నాలుగురోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 10 గురువారం దుర్గాష్టమి పండగ, 11 శుక్రవారం మహర్నవమి పండుగ, 12శనివారం విజయదశమి (దసరా), 13 ఆదివారం వారాంతపు సెలవు,వరుసగా 4 రోజులు మార్కెట్ కు సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు, వ్యాపారులు,అడ్తి దారులు, దడవాయి హమాలీ కార్మికులు,చాటవల,సాడెం వారు గమనించాలని కోరారు.14 సోమవారం తిరిగి మార్కెట్ యదావిధిగా కొనసాగునని తెలిపారు.

# ఆధ్యాత్మిక వాతావరణం లో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం



**–బతుకమ్మ ఘాటు పై అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించిన మున్సిపల్ పాలకవర్గం సభ్యులు**

**వేములవాడ అక్టోబర్ 08 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములపడ పట్టణంలో నేడు ఏడు రోజుల సద్దుల బతుకమ్మ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి మూలవాగులోని బతుకమ్మ ఘాటుపై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వైస్ చైర్మన్ బింగి మహేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు



**– కసరత్తులు ముమ్మరం చేసిన ప్రభుత్వం....**
**– మంత్రుల ఆద్వర్యంలో కీలక చర్చలు....**
**– డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు....**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, అక్టోబర్8,(మనవార్త)**
మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో..మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించింది. మంగళవారం నాడు సచివాలయంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆద్వర్యంలో రవాణా శాఖ, పీఆర్ ఆర్డీ ఉన్నాధికారుల సమావేశం జరిగింది. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చలు జరిపారు. రవాణా శాఖ స్పెషల్ సెక్రటరి వికాస్ రాజ్, కమీషనర్ ఇలంబర్తి, పీఆర్ ఆర్ డీ సెక్రటరి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, టీజీ ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు. సీఎం సొంత జిల్లా మహబూబ్ నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీం నగర్ లను ఎంపిక చేసారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ బాద్యతల కోసం ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు,వచ్చే ఆదాయం,నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

# శరవేగంగా కొనసాగుతున్న హరి హర శ్రీ చిలకేశ్వర్ ఆలయ నిర్మాణం



**–విరాళ దాతలు ఆలయ కమిటీని సంప్రదించాలి...**
**– ఆలయ కమిటీ..**

**ఉప్పల్ , అక్టోబర్ 08, మన వార్త**
హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా దసరా రోజున ఉదయం 8.17 నిమిషాలకు చిలుకేశ్వర దేవాలయ మూలవిరాట్ (గర్భగుడి) శంకుస్థాపన, ఉప ఆలయముల శంకుస్థాపన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇతర రాజకీయ నాయకులు, ప్రముఖులు పాల్గొంటారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పున్నరునిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని దాదాపు 800 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు ఫోర్లులో ఆలయం నిర్మాణం జరుగుతున్నది అని తెలిపారు. దాతలు ఎవరైనా నేరుగా ఆలయ కమిటీ సంప్రదించాలని కోరారు. దాతల గుర్తింపు 5 లక్షలు ఆ పైన ఇచ్చిన వారికి మహారాజ పోషకులు , రెండున్నర లక్షలు ఆపైన ఇచ్చిన వారికి రాజ పోషకులు, లక్ష రూపాయలు ఆ పైన ఇచ్చిన వారికి పోషకులు 50000 ఆ పైన ఇచ్చిన దాతలకు దాతలు, 10000 ఆపైన ఇచ్చిన దాతలకు శిలాఫలకంపై కేటగిరి వారిగా పేర్లు చెక్కించబడును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బూరుగుల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, ఆడెపు అంజయ్య, శామీర్ పేట చంద్రయ్య, ఆర్.బలరాం, పాల్వంచ విఠల్, సంఘీ స్వామి యాదవ్, బొనబోయిన కృష్ణ, గౌరయ్య, నర్సింహ్మా, శ్రీనివాస్ వాసు, మల్లేష్ , చోటేమియా ఆలయ పూజారి ఉదయ్ కుమార్ శర్మ గారు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా ఎన్నికల విజయం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిది



**గజ్వేల్ అక్టోబర్ 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బిజెపి హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్, జమ్మూ కాశ్మీర్లో మెరుగైన సీట్లు సాధించిన సందర్భంగా బిజెపి గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకోవడం జరిగింది.గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్..మాట్లాడుతూ.దేశంలో కుటుంబ పార్టీలన్నీ ఏకమై వారి ప్రభుత్వాలు ఉన్నప్పుడు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఇండియా కూటమిగా ఏర్పడి భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలుపుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిపై విషం చిమ్ముతున్న ఇండియా కూటమి నాయకులకు హర్యానా హ్యాట్రిక్ చెంపపెట్టు లాంటిది దేశంలో అనేక సర్వేలు బిజెపి గెలవదాని ఇచ్చిన వారి సర్వేలను తారుమారు చేస్తూ హర్యానా రాష్ట్రంలో రామరాజ్యాన్ని తెచ్చుకున్న ప్రజలకు బిజెపి గజ్వేల్ పట్టణ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం కాశ్మీర్ దేశంలో అంతర్భాగమని మొదటి నుంచి చెప్తూ 370 ఆర్టికల్ రద్దు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ది జమ్మూ కాశ్మీర్లో మెరుగైన సీట్లు సాధించడం శుభ పరిణామం.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా, బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, సిల్వర్ జనార్ధన్, దేవేందర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మహేందర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మాడ్గురి నరసింహ, చెప్యాల వెంకటరెడ్డి, పట్టణ కోశాధికారి హరికుమార్, మహిళా మోర్చా నాయకురాలు సిల్వేరు కుంకుమ రాణి, నీరజ వినోద భవాని మమత సరిత కళ్యాణి, పట్టణ బీజేవైఎం ఉపాధ్యక్షుడు చీర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నగర్ లోని దేవి మండపం వద్ద మహా అన్నదానం



**జమ్మికుంట, అక్టోబర్ 08( మన వార్త ప్రతినిధి)**
30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు.కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డు గణేష్ నగర్ లోని వంశపరంగా రవి ఠాగూర్ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేవారు.తదనంతరం వారి కుమారులు, రాజేష్ ఠాగూర్, రాకేష్ ఠాగూర్ ల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా మహారాష్ట్రలోని నాగపూర్ నుండి దుర్గామాత అమ్మవారిని తీసుకువచ్చి తమ కుటుంబ సభ్యులతో కలిసి భవాని మాల వేసిన భక్తులతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు.శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రమేష్ బాబు, మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేష్, వార్డు కౌన్సిలర్ సాయిని రమ, సాయిని రవి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాగూర్, బిజెపి పట్టణ కార్యదర్శి రాకేష్ ఠాగూర్, కార్యదర్శి మోడం రాజు, నాంపల్లి అనిల్, ఎండి రాజ్, విజయేందర్, నాగపురి విజయ్, ఎండి ఫర్ మొహమ్మద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.